సిటీ పోలీసింగ్‌లో బదిలీల చర్చ!

సిటీబ్యూరో, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): సిటీ పోలీసులలో బదిలీల చర్చ జోరుగా సాగుతోంది. ఐపీఎస్ స్థాయి నుంచి ఇన్‌స్పెక్టర్ల వరకు ఎవరి స్థాయిలో వారిని బదిలీ చేసేందుకు రంగం సిద్ధమైనట్టు సిటీ పోలీసుల్లో హాట్ టాపిక్‌గా మారింది. దీపావళికి ముందే ఈ బదిలీలు జరుగుతాయని అందరు భావించారు. అయితే, ఇప్పటి వరకు బదిలీలు జరగకపోవడంపై భిన్న వాదనాలు వినిపిస్తున్నాయి. నగర పోలీస్ కమిషనర్‌గా సీవీ ఆనంద్ రెండోసారి బాధ్యతలు చేపట్టిన తరువాత భారీ స్థాయిలో బదిలీలు జరగలేదు. దీంతో ఇన్‌స్పెక్టర్ల బదిలీలు ఉంటాయని అందరు భావిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే మల్టీజోన్ నుంచి వచ్చిన ముగ్గురికి పోస్టింగ్‌లు ఇస్తూ ఇటీవల ఆరుగుర్ని బదిలీ చేశారు. పూర్తి స్థాయిలో బదిలీలకు ఉన్నతాధికారులు సన్నాహాలు చేస్తున్నారనే వార్త చక్కర్లు కొడుతుండటంతో చాలా మంది ప్రస్తుతం ఉన్న ఇన్‌స్పెక్టర్లు తమ పోస్టు ఉంటుందా.! లేదా.! అనే సందేహంలో ఉన్నారు. ఈ నేపథ్యంలో చాలా మంది ఈ బదిలీలలో తమ పేరు ఉంటుందనే భావనలో ఉన్నారు. అలాంటి వారు.. బదిలీ ఏ క్షణాన్నైనా జరుగొచ్చు.. మనకు ఏమైనా వచ్చేయి ఉన్నాయా.! అంటూ ఆ లెక్కలు సరిపెట్టుకునే పనిలో ఉన్నారు. ఇందుకు తమ వద్దకు వచ్చిన కేసుల సెటిల్‌మెంట్ల పనులను పూర్తి చేసుకోవడం, నెలవారీగా వచ్చే మామూళ్లలో ఏమైనా పెండింగ్‌లో ఉంటే వాటిని త్వరగా సెటిల్ చేసుకోవడంపై కొందరు దృష్టి పెట్టినట్టు ఆరోపణలు ఉన్నాయి.

ఉన్నతాధికారులు సైతం.!

హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు సీసీఎస్ గుండె కాయలాంటింది. ఇప్పటి వరకు నగర అదనపు సీపీ (క్రైమ్స్) పోస్టు ఖాళీగానే ఉంది. ఈ పోస్టును భర్తీ చేయడంతో పాటు మరికొంత మంది డీసీపీల మార్పు ఉంటుందని చర్చ జరుగుతోంది. కొంత మంది డీసీపీలు సమర్థవంతంగా పనిచేయడం లేదనే విమర్శలు సైతం ఉన్నాయి. దీంతో కనీసం నలుగురైదుగురు ఐపీఎస్ స్థాయి అధికారుల మార్పులు కూడా ఉంటాయని నగర పోలీస్ విభాగంలో మాట్లాడుకుంటున్నారు. పలువురు ఏసీపీలు కూడా మారే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. ఈ బదిలీలు రేపో మాపో ఉంటాయన్న వార్తలు కూడా వస్తున్నాయి.

పోస్టింగ్‌ల కోసం..

కొందరు ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులు మంచి పోస్టింగ్ కోసం తమకు తెలిసిన నాయకుల వద్దకు పరుగులు తీస్తున్నారు. భారీగానే బదిలీలు ఉంటాయనే సమాచారం ఉండటంతో ఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో నెలవారీగా ఎంత మామూళ్లు వస్తాయంటూ.. ఎవరికి వారే ఆరా తీస్తున్నట్లు సమాచారం. బదిలీలలో ఫలానా పోలీస్‌స్టేషన్ కావాలంటూ తమకు తెలిసిన నాయకుల ద్వారా ఉన్నతాధికారులకు కొందరు సిఫారసు లేఖలు కూడా పంపించినట్టు సమాచారం. మరికొందరు ఎలాగో బదిలీలలో ఇక్కడి నుంచి వెళ్లిపోతాం.. ఏమి పని చేస్తాం.. మనకు పైరవీలు చేసుకునే సత్తా లేదు.. ఎక్కడ పోస్టింగ్ వేసినా వెళ్లాల్సిందేనని వాపోతున్నారు. ఇలా నగర పోలీస్ కమిషనరేట్‌లో కొందరు బదిలీల మూడ్‌లో ఉండగా, ఇంకొందరు.. ఎప్పుడు బదిలీ చేసినా సిద్ధం అన్నట్టుగా ఉన్నారు.

కార్లను అద్దెకు తీసుకొని..

అప్పులు తీసుకుంటున్న కిలాడీ లేడీ

రాయదుర్గం పీఎస్‌లో కేసు నమోదు

శేరిలింగంపల్లి, నవంబర్ 12 : సెల్ఫ్ డ్రైవింగ్ కార్లను అద్దెకు తీసుకొని.. వాటి ద్వారా అప్పులు తీసుకొని మోసాలకు పాల్పడిన ఓ కిలాడీ లేడీపై రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. గచ్చిబౌలి టెలీకాంనగర్ నివాసి ఉష (48) సెల్ఫ్ డ్రైవింగ్ కోసం కార్లను అద్దెకు తీసుకుంటూ రోజుకు రూ.2వేల నుంచి రూ.5 వేల వరకు చెల్లిస్తానని నమ్మించి మోసాలకు తెర లేపింది. పలువురి నుంచి ఇలా కార్లు అద్దెకు తీసుకొని అత్తాపూర్‌కు చెందిన సాగర్, అనిల్‌కు ఇచ్చి ఒక్కో కారుకు రూ. 2 లక్షల నుంచి రూ.4 లక్షల రుణం తీసుకున్నది. సదరు కార్ల నుంచి జియో ట్యాగ్ తొలగించి, ఆ కార్లను కర్ణాటకలోని బీదర్‌కు తరలించారు. శంషాబాద్‌కు చెందిన గణేశ్ వద్ద నుంచి కూడా ఆమె స్విఫ్టు కారును అద్దెకు తీసుకున్నది. ఉష వద్ద తన కారు కనిపించడం లేదని, అద్దె ఇవ్వకపోగా కారు కనిపించకుండా పోయిందంటూ బాధితుడు గణేశ్ రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు కిలాడీ లేడీ ఉషతోపాటు డ్రైవర్ మల్లేశ్‌పై కేసు నమోదు చేశారు. కార్లను తీసుకొని రుణాలు ఇచ్చిన సాగర్, అనిల్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఉషను విచారిస్తున్న పోలీసులు ఆమె బాధితులను గుర్తించినట్టు తెలిసింది.

ప్రేమ పేరుతో గర్భవతిని చేసి..

ఫ్రెండ్స్‌గా ఉందామన్నాడు..

బంజారాహిల్స్, నవంబర్ 12: ప్రేమిస్తున్నానని నమ్మించి.. యువతిని లోబర్చుకుని మోసం చేసిన యువకుడిపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఓ ప్రైవేటు కళాశాలలో నర్సింగ్ చదువుతున్న యువతి(19)కి ఆరు నెలల కిందట శ్రీధర్ అనే యువకుడు కామన్ ఫ్రెండ్స్ ద్వారా పరిచయమయ్యాడు. యువతి ఫోన్ నంబర్, ఇన్‌స్టా అకౌంట్ తీసుకున్న శ్రీధర్.. ఆమెతో తరచూ మాట్లాడుతూ.. ముగ్గులోకి దించాడు. కొన్నాళ్ల తర్వాత ప్రేమిస్తున్నానని నమ్మించడంతో పాటు త్వరలోనే పెండ్లి చేసుకుందామని చెప్పాడు. యువతి అతడి మాటలు నమ్మింది. యూసుఫ్‌గూడ ఎల్ఎన్‌నగర్‌లోని తన గదికి తీసుకువెళ్లిన శ్రీధర్.. ఆమెను లోబర్చుకున్నాడు. షికార్ల కోసం సుమారు రూ.3 లక్షల వరకు ఖర్చు చేయించాడు. ఇటీవల ఆమె గర్భం దాల్చిన విషయం తెలుసుకున్న శ్రీధర్ అబార్షన్ చేసుకోవాలని యువతికి సలహా ఇచ్చాడు. పెండ్లి చేసుకునేందుకు ఇంకా టైమ్ ఉన్నదని, ఇద్దరం సెటిల్ అవ్వాలని చెప్పి ట్యాబ్లెట్స్ తెచ్చి ఇచ్చి అబార్షన్ చేయించాడు. అప్పటి నుంచి ఆమెతో దూరంగా ఉండటంతోపాటు ఫ్రెండ్స్‌గా ఉందామంటూ చెప్పడం ప్రారంభించాడు. ఇదేంటని గట్టిగా నిలదీస్తే కులం పేరుతో దూషించడం ప్రారంభించాడు. దీంతో తాను మోసపోయినట్లు గుర్తించిన బాధిత యువతి.. జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా బీఎన్ఎస్ 69 సెక్షన్‌తోపాటు అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

స్పా ముసుగులో వ్యభిచారం

కేసు నమోదు చేసిన పోలీసులు

బంజారాహిల్స్, నవంబర్ 12: స్పా ముసుగులో కొనసాగుతున్న వ్యభిచార గృహంపై బంజారాహిల్స్ పోలీసులు దాడి చేసి నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం. 10లోని నార్త్ సైడ్ అపార్ట్‌మెంట్‌లో గత కొన్ని రోజులుగా మౌంటెన్ బ్యూటీ స్పా పేరుతో మసాజ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు బంజారాహిల్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఓ కస్టమర్, ఐదుగురు సెక్స్ వర్కర్లు పట్టు బడ్డారు. సబ్ ఆర్గనైజర్ పర్వీన్ బేగం, ఓ కస్టమర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు ఐదుగురు సెక్స్‌వర్కర్లను అదుపులోకి తీసుకుని రెస్క్యూ హోమ్‌కు తరలించారు. కాగా, ప్రధాన నిర్వాహకులు ప్రశాంత్ పుట్టల్వార్, రవి కుమార్ పరారీలో ఉన్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సైబర్ క్రిమినల్స్ కొట్టేసిన సొత్తు రికవరీ

సిటీబ్యూరో, నవంబర్ 12 (నమస్తే తెలంగాణ): క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామంటూ బాధితుడిని నమ్మించిన సైబర్ నేరగాళ్లు రూ. 2,91,726 కొట్టేశారు. వివరాలిలా ఉన్నాయి.. నగరానికి చెందిన బాధితుడికి సైబర్ నేరగాళ్లు ఏపీకే ఫైల్‌ను వాట్సాప్ నంబర్‌కు పంపించారు. బాధితుడు ఆ ఫైల్‌ను క్లిక్ చేయగానే ఒక సాఫ్ట్‌వేర్ సెల్‌ఫోన్‌లో ఇన్‌స్టాల్ అయ్యింది. దీంతో బాధితుడికి సంబంధించిన హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డు నుంచి రూ. 2,91,726ను సైబర్ నేరగాళ్లు కొట్టేశారు. దీనిపై బాధితుడు పోలీసులను ఆశ్రయించగా.. ఎన్‌సీఆర్ టీమ్ సహకారంతో హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు, సెల్‌ఫోన్‌లో ఏపీకే ఫైల్ ద్వారా ఇన్‌స్టాల్ చేసిన వైరస్‌తో కూడిన సాఫ్ట్‌వేర్‌ను గుర్తించి తొలిగించారు. బాధితుడి క్రెడిట్ కార్డును ఉపయోగించి అమెజాన్ యాప్ నుంచి మూడు వస్తువులు వేర్వేరుగా కొన్నట్లు గుర్తించి.. ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ ద్వారా వెంటనే ఆ డబ్బును ఎక్కడికక్కడే ఆయా ఖాతాల్లో ఫ్రీజ్ చేయించారు. ఆ డబ్బును తిరిగి బాధితుడి ఖాతాలోకి రప్పించినట్లు సైబర్‌క్రైమ్స్ డీసీపీ కవిత తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PEST CONTROL

★చెదలు, బొద్దింకలు నివారణ. న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227.
NT-332542

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-335088

TOURS & TRAVELS

★24-11-24 పంచారామాలు అన్నవరం, ద్వారకా తిరుమల, కనక దుర్గమ్మ; డిసెంబర్ 2024 కాశీ 9 నిద్రలు & ఫిబ్రవరి 2025 ప్రయాగ కుంభమేళా గుజరాత్, రాజస్థాన్ యాత్రలు. బ+భో+వ. భాగ్యలక్ష్మి టూర్స్: 9397617094.
NT-1457

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715.
NT-339312

PLOT FOR SALE

★కంపెనీ వార్షికోత్సవం ఆఫర్: ఆలేరుకు అతి సమీపంలో వరంగల్ హైవే కేవలం గుంట: 2,49,999/- మాత్రమే. Ph: 7207166289.
NT-339304

★నాగార్జున సాగర్ హైవే యాచారం టౌన్‌లో గజం. రూ. 8,990/-, DTCP అప్రూవ్డ్ లేఅవుట్‌లో & కడ్తాల్ మైసిగండి దగ్గర గజం: 9,990/-. స్పాట్ రిజిస్ట్రేషన్, 25% పేమెంట్ చేసిన వారికి 500 గ్రా. సిల్వర్ ఫ్రీ. ఫోన్: 9014297729.
NT-339388

★Tukkuguda HMDA Approved Residential Plots, Ready to Construction. SBI Bank Loan Facility Available. Call: 9700021777.
NT-339317

FLAT FOR SALE

★ Kukatpally Prgt Ngr Hi-Rise 36 Floors 2BHK Flats 53L, 3 BHK 69L. ECIL Kapra indp house Gated G+2 120 Sq.yds. RS. 1.75 Cr. Rents 40K. Chegunta Plots Rs. 24L, Narketpally Plot 100 yds. 6L, Janagam Yerragollaphad 605 yds. Farm Land Rs. 4L. Narayankhed Kangti 605 yds. 6L. Cont: 9059163247.
NT-332541

HOUSE FOR SALE

★House for Sale: G+3 Flr. Koheda ESI Despencer Opp. CR Nagar Clny. Plot 47 part East & South Corner 40-0" Rds., 220 Sq.yd. 6200 Sft. Ph: 7995170539 / 8008170539 / 9912382688.
NT-334545

WANTED

★రియల్ ఎస్టేట్ రంగంలో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ప్రముఖ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F కావలెను. శాలరీ + కమీషన్, ఫ్రీ ట్రైనింగ్ (Freshers Only): 9391184511.
NT-339356

★సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు, PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు: 9154638558.
NT-334541

★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు టెలికాలర్స్ శాలరీ: 10K to 15K మరియు టీం లీడర్స్ శాలరీ: 50 వేల వరకు. ఇన్సెంటివ్ + అలవెన్స్ కలదు. ఫోన్: 7842520541, 9440515793.
NT-339387

★భారత్ గ్యాస్ ఏజన్సీలో పనిచేయుటకు లేడీ అకౌంటెంట్ కావలెను, బోయినపల్లి సంప్ర: 7731092839, 7013308107.
NT-336746

CHANGE OF NAME

★I, CHITTULA NIKSHITHA, D/o. Chittula Ganesh Kumar, R/o. H.No. 2-2-192, Beside Ramalayam Temple, Old Nagole Village, Nagole. The Name was wrongly mentioned in Aadhar Card CHITTULA NIKSHITA, but the correct Name is CHITTULA NIKSHITHA for all Records purpose.
NT-1477

★I, VEDIKA VINODKUMAR AGRAWAL, Aged 29 yrs., D/o. Vinodkumar Agrawal and W/o. Dr. Amol Aashish Bansal, R/o. Villa 17, Hallmark Palm Breeze, Hanuman Nagar, Manikonda, Hyderabad-500 089, post Marriage have Changed My Name to VEDIKA BANSAL, vide affidavit Dated Nov. 2, 2024, sworn before Notary V Rekha Madhavi at Hyderabad.
NT-39103

★I, KALYANI MAHESHWARAPU, W/o. Simhadri Joshna Chari, R/o. Flat No. 604, 6th Floor, Lodha Meridian D-Block, Beside Indis One City, KPHB Colony, Kukatpally, Oin Code-500 072, Hyderabad, have Changed My Name to SIMHADRI KALYANI.
NT-3911

★I, MOHAMMED SHAIR ALI, S/o. Md. Yakub Ali, R/o. 41-46/1, Sadullah Nagar, Moula-Ali, Malkajgiri, Hyderabad, T.G. My Name is wrongly printed as SHAIR ALI, Actual My correct Name is MOHAMMED SHAIR ALI.
NT-335190

★I, JILKAPALLI SHIVA REDDY, S/o. J.Srinivas Reddy, R/o. P.No. 732, Suryanagar Colony, Road No. 13, Bagh Hayathnagar, Hayathnagar, Ranga Reddy District-501 505. Changed My Name as JILKAPALLI SHIVA REDDY, S/o. J.Srinivas Reddy.
NT-335190

★I, JANGA RAVINDAR, S/o. Janga Yellaiah, H.No. 66/5, Rajeev Gruha Kalpa, Suraram Colony, Quthbullapur, Medchal Dist. have Change My Name JANGA RAVINDER.
NT-Narsimha

★I, KOTHAKAPU SRIDHAR REDDY, S/o. Kothakapu Narsimha Reddy, R/o. 17-1-382 /R/301, Geetanjali Apartments, RTC Colony, Champapet-59. In My Passport bearing No: A3785350, issued on 17-09-1997, My Name was wrongly Recorded as KOTTAKAPU SRIDHAR REDDY, My actual and correct Name is "KOTHAKAPU SRIDHAR REDDY".
NT-326712

CHANGE OF NAME

★I, KOTHAKAPU RUTHVI REDDY, D/o. Sridhar Reddy, R/o. H.No. 2-64, Jillelaguda, Meerpet Municipality, Balapur Mandal, Ranga Reddy District-97. In My Passport bearing No: T8126756, issued on 24-09-2019, My Father Name was wrongly Recorded as SREEDHAR REDDY KOTHAKAPU, My Father actual and correct Name is "KOTHAKAPU SRIDHAR REDDY".
NT-326712

LOST

★I, MOHAMMAD FAROOQ SHAH, S/o. Mohammad Habeeb Shah Khan, R/o. 19-3-306/23/2, Jahanuma, Charminar, Falaknuma, Hyderabad, Telangana-500 053. Lost My Original Link Documents Sale Deed No. 2505 of 2021, Survey Numbers: 183 A1, 183 A3, Location: Chinnayelkicherla (V), Kondurg (M), Rangareddy District, TD-cum-Pass Book Number: T05130110461. If found Call: +917870272718 Vikas Kumar.
NT-339390

★I, VANNEM VISHU VARDHAN REDDY, S/o. Vannem Ramchandra Reddy, R/o. H.No. 20-107/4, RB Nagar, Shamshabad (V) & (M), R.R. Dist., T.S. That I Lost My Original Passport No: T8778545, Lost on 04/11/2024, while traveling from RGIA Airport to Shamshabad area. If any found, please Call: 9640382084.
NT-326732

★I, GUVVALA LAVANYA, W/o. G.Naveen Kumar, R/o. 18-7-581/3/A, Kandikal Bouiguda, Chatrinaka, Uppuguda, Hyderabad, T.S. Lost My Original Document No. 3993/2007, SRO Uppal while shifting My House. If found, please Cont: 7816068488.
NT-335191

★I, POLEPALLI SRINIVAS, S/o. P.Subba Rao, R/o. H.No. 12-13-201, Flat No. 202, Madhuri Apts., Street No. 1, Tarnaka, Secunderabad, Hyderabad. I have Lost My Orginal Passport No: HYDR10370993 while shifting My House Tarnaka. If found, Ph: 9030050103.
NT-1476

★I, Smt. AKAVARAM ARUNA, W/o. Late Ramesh Reddy Akavaram, R/o. H.No. 14-103/39/A, Beerappa Gadda, Uppal, Medchal-Malkajgiri District-500 039, TS. The Original Passport No: S0710323, when I was travelling in Bus from Jangaon to Uppal I Lost My Original Passport. If found, pls. Contact me on: 9618619432, 9398546173.
NT-338953

★I, VISLAVATH JAGAN NAIK, S/o. V.Bakya Naik, R/o. H.No. 17-1-383/107, Flat No. 203, Pradeep Apartment, Vinay Nagar, Santoshnagar, Hyderabad-500 059, Telangana. I have Lost of My Passport vide Number: A0835243, while travelling. Cont: 9052577778.
NT-336749

★I, Md. SHAHED, S/o. Late Md. Yazdani alias Gulam Azdani, R/o. H.No. 2-103, Turkayamzal (V), Ragannaguda 'X' Roads, Hayathnagar (M), Now Quthbullapur (M), K.V. Ranga Reddy Dist., T.S. Loss of My invalid Original Passport bearing No: J0254956. My Passport has been Lost by me in transit while travel on My Two Wheeler from My Home to Vanasthalipuram on 23-10-2024. If anybody found, please Contact: 9866886439.
NT-Jella

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-
పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857
దిలసుఖనగర్ : 9182777805
మల్కాజ్‌గిరి, E.C.I.L.: 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోషనగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ప్రాణాలు తీస్తున్న సెల్‌ఫోన్ల స్నాచర్లు

అడ్డొచ్చిన వారిపై కత్తులతో దాడులు

నగరంలో ఇద్దరు మృతి

నగరంలో ఒంటరిగా వెళ్లాలంటేనే జంకుతున్న జనం

నిద్రావస్థలో పోలీసులు..

ఖైరతాబాద్ ఘటన స్నాచర్ల పనా.? మత ఛాందస్వుల దాడా.?

సిటీబ్యూరో, నవంబర్ 12(నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో రాత్రి, పగలు తేడా లేకుండా సెల్‌ఫోన్ స్నాచర్లు హల్‌చల్ చేస్తున్నారు. అడ్డొచ్చిన వారిపై కత్తులతో దాడి చేస్తున్నారు. నాలుగు నెలల కిందట గుడిమల్కాపూర్, వారం రోజుల కిందట సికింద్రాబాద్‌లో.. ఇద్దరు వ్యక్తులు సెల్‌ఫోన్ స్నాచర్ల దాడుల్లో మృత్యువాత పడ్డారు. తాజాగా.. మంగళవారం ఉదయం వాకింగ్‌కు వెళ్లిన ఒక న్యాయవాది కల్యాణ్ వంశీకర్‌పై సెల్‌ఫోన్ స్నాచర్లు కత్తులతో దాడి చేయడం ఇప్పుడు నగర వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ దాడి కంటే ముందే అబిడ్స్‌లో సెల్‌ఫోన్ స్నాచింగ్‌కు ఈ ముఠా పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అయితే, న్యాయవాదిపై సెల్‌ఫోన్ స్నాచర్లు దాడి చేశారా?, మత ఛాందస్సు వాదులు దాడి చేశారా? అనే భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. పోలీసులు ఇది ముమ్మాటికి సెల్‌ఫోన్ స్నాచర్ల పనే అంటుండగా, న్యాయవాదిని లక్ష్యంగా చేసుకొని హత్యకు కుట్ర చేశారని వీహెచ్‌పీ ఆరోపించింది. వీహెచ్‌పీ ఆరోపణలను పోలీసులు కొట్టిపారేస్తున్నారు.

భయం.. భయం.!

ఉమ్మడి రాష్ట్రంలో చైన్ స్నాచింగ్ ఘటనలతో ఒంటరిగా మహిళలు రోడ్డుపై నడవలేని దుస్థితి ఉండేది. ఆ పరిస్థితిని పూర్తిగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత బీఆర్ఎస్ ప్రభుత్వం చక్కదిద్దింది.. ప్రజలకు స్వేచ్ఛాయుతమైన వాతావరణాన్ని కల్పించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తిరిగి హైదరాబాద్ పోలీసింగ్ విధానాన్ని మసకబారే విధంగా తయారు చేశారనే విమర్శలు వస్తున్నాయి. ఒక సిస్టమ్‌ను అభివృద్ధి చేసినప్పుడు బాగున్న దానిని తరువాత వచ్చే అధికారులు కొనసాగించాలి. కానీ, ఒక అధికారి ప్రవేశపెట్టిన విధానాలను నేనెందుకు అమలు చేయాలనే ధోరణితో కొందరు అధికారులు ముందుకు వెళ్తున్నారు. ఇలాంటి అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా తీసుకుంటున్న చర్యలతో.. పదేండ్లు బాగున్న పోలీస్ సిస్టమ్ తిరిగి ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను గుర్తు చేస్తున్నదని నగరవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సెల్‌ఫోన్ స్నాచింగ్ మాఫియా.!

సెల్‌ఫోన్ స్నాచింగ్ మాఫియా నగరంలో తమ వ్యవస్థను పటిష్టంగా ఏర్పాటు చేసుకుంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పెట్రోలింగ్ వ్యవస్థ గాడితప్పడం, క్షేత్రస్థాయిలోని పోలీసు అధికారులు.. ఉన్నతాధికారులు ఆశించినంత స్థాయిలో పనిచేయకపోవడం, ప్రత్యేక విభాగమైన టాస్క్‌ఫోర్స్ నిద్రావస్థలో ఉంటూ తమ సొంత వ్యవహారాలపైనే ఎక్కువ దృష్టి పెట్టడం వంటి ఘటనలతో సెల్‌ఫోన్ స్నాచింగ్ ముఠాలను అణిచివేయలేకపోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఖైరతాబాద్‌లో జరిగిన ఘటనతో ఒక్కసారిగా నగరం ఉలిక్కిపడింది. అర్ధరాత్రి వేళ నడుచుకుంటూ వెళ్లడానికి భయపడే రోజుల నుంచి ఉదయం వేళ ఇంటి వద్ద కూడా నడుచుకుంటూ వెళ్లలేని పరిస్థితికి హైదరాబాద్ మారిపోయిందంటూ పలువురు విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు సెల్‌ఫోన్ స్నాచింగ్ ముఠాలపై పటిష్ట నిఘా పెట్టి అణిచివేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.

తెలంగాణ స్పైసీ కిచెన్‌పై మరో కేసు

బంజారాహిల్స్, నవంబర్ 12: మూడు రోజుల కిందట జూబ్లీహిల్స్‌లోని తెలంగాణ 'స్పైసీ కిచెన్'లో సంభవించిన పేలుడు కారణంగా భవనం దెబ్బతిన్నదంటూ ఓ బిల్డర్ ఇచ్చిన ఫిర్యాదుతో జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆదివారం తెల్లవారుజామున జూబ్లీహిల్స్ రోడ్ నం. 1లోని తెలంగాణ స్పైసీ కిచెన్‌లో గ్యాస్ లీకేజీ వల్ల భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. పేలుడు ధాటికి కిచెన్ కుప్పకూలడంతో పాటు శిథిలాలు దూసుకువచ్చి కింద ఉన్న దుర్గాభవానీనగర్ బస్తీపై పడటంతో గుడిసెలు కూడా ధ్వంసమైన విషయం తెలిసిందే. ఇప్పటికే బాధితుల ఫిర్యాదుతో రెస్టారెంట్ నిర్వాహకులపై కేసు నమోదైంది. కాగా, పేలుడు కారణంగా తెలంగాణ స్పైసీ కిచెన్‌ను ఆనుకొని నిర్మాణంలో ఉన్న దీపక్‌రెడ్డికి చెందిన భవనంలో పగుళ్లు ఏర్పడ్డట్లు తాజాగా గుర్తించారు. దీంతో రెస్టారెంట్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలంటూ ప్రాజెక్ట్ మేనేజర్ దివాకర్ సోమవారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు.

RBL బ్యాంక్ లిమిటెడ్

RBL BANK apno ka bank

నమోదిత కార్యాలయం: 1వ లేన్, షాహుపురి, కొల్హాపూర్-416001.
ప్రాంతీయ కార్యాలయం: హంసాలయ బిల్డింగ్, అప్పర్ గ్రౌండ్ ఫ్లోర్, 15, బరఖాంబ రోడ్, న్యూ ఢిల్లీ-110 001.

ఇ-వేలం అమ్మకం ప్రకటన (SARFAESI చట్టం, 2002 క్రింద)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (''రూల్స్'')లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (" SARFAESI చట్టం") క్రింద బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సదరు రూల్స్‌లోని రూల్స్ 8 & 9 క్రింద దిగువ తెలిపిన మొత్తం రుణ బకాయిలు రాబట్టుకొనుట కొరకు, RBL బ్యాంక్ లిమిటెడ్ (" సెక్యూర్డ్ క్రెడిటార్/బ్యాంక్")కు తనఖా పెట్టిన/తాకట్టుపెట్టిన, దిగువ వివరించిన విధంగా రూల్స్‌తో చదువబడే SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (4) క్రింద బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు అనగా ఆస్తి 1 మరియు ఆస్తి 2 (ఉమ్మడిగా " ఆస్తులుగా" గా రిఫర్ చేయబడును) "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా", " ఏది ఉంటే అది", "అక్కడ ఏమున్నదో అదే" మరియు " లేకోర్డ్ లేని" ప్రాతిపదికన 04-12-2024న తేదీన దిగువ ఇ-వేలం షెడ్యూల్ ప్రకారం బిడ్లు కోరుతూ విక్రయించబడతాయని సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత, హామీదారు(లు) & తనఖాదారు(లు)కు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

పార్టీలు, బకాయి మొత్తం మరియు ఆస్తి పూర్తి వివరణ

రుణగ్రహీత, తనఖాదారు మరియు హామీదారు(లు) పేరు	ఆస్తి వివరాలు	SARFAESI చట్టం క్రింద డిమాండ్, స్వాధీనత & అమ్మకం ప్రకటన తేదీ మొత్తం రుణ బకాయిలు మరియు ప్రస్తుత బ్యాంక్ గ్యారంటీ వివరాలు	తనిఖీ తేదీ మరియు సమయం	రిజర్వు ధర / బయానా / బిడ్ పెంపుదల మొత్తం	ఇ-వేలం తేదీ/ సమయం	బయానా & డాక్యుమెంట్లతో పాటు బిడ్ల స్వీకరణకు ఆఖరి తేదీ	అధీకృత అధికారి పేరు/ ఫోన్ నెం./ ఇ-మెయిల్ ఐడీ